RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

( వాస్తవాలు వెలుగులోకి )

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 227 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శుక్రవారం, ఆగష్టు 08, 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :227 Rangareddy Editor: Ganji Venkatesh Friday, August 08, 2025 Pages:8 Price: 3/-

## ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్7(పద్మక్రాంతి):



ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

- ఎన్డిఎ పక్షాల భేటీలో చర్చ
- నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత

న్యూఢిల్లీ,ఆగస్ట్7(పద్మక్రాంతి):




ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు– ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా

3 లో



## జలవియంలోనే ఉత్తరకాశీ

- జాడతెయికుండా పోయిన 50మంది
- ధారాలిలో హృదయ విదారక దృశ్యాలు

డెహ్రాడూన్,ఆగస్ట్7(పద్మక్రాంతి):

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జలవిలయంతో తల్లడిల్లుతోంది. ఈ ప్రాంతంలో వరుసగా గురువారం కూడా భారీ వర్షాలు , ఆకస్మిక వరదలతో 50 మందికి పైగా జాడ తెలియకుండా పొయారు. ఇప్పటివరకూ 70 మందిని అతికష్టం మీద కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు– సైన్యం అధికారులు తెలిపారు. పర్యావరణ , భౌగోళికపరంగా అత్యంత నాజూకుగా ఉన్న ఉత్తరకాశీలో మంగళవారం సంభవించిన

3 లో



## ట్రంప్ సుంకాల దెబ్బ

- ఏకంగా 3600 పెరిగిన పసిడి ధర

న్యూఢిల్లీ,ఆగస్ట్7(పద్మక్రాంతి):

ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03

3 లో

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి



- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
- బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్7(పద్మక్రాంతి):

బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు వాళ్ల సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్



3 లో

## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

- భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం
- అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద,ఆగస్ట్7(పద్మక్రాంతి):



హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ–, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు– రాష్ట్రంలో విస్తారమైన

3 లో

తెలంగాణ విద్యారంగం

## అభివృద్ధికి కృషి

- సిఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్



న్యూఢిల్లీ,ఆగస్ట్7(పద్మక్రాంతి):

తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ–యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ– యూనివర్సిటీ– ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ– ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్

3 లో

## బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

- జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు
- మరోమారు ఇసి తీరుపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్7(పద్మక్రాంతి):



ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని

మిగతా 3 లో

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

- చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ
- పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిచిన తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్7(పద్మక్రాంతి):



చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు– చేసిన చేనేత ప్రర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు– వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని

మిగతా 3 లో



## తెలంగానలో పర్యాటక రంగం అభివృద్ధి

- షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్శించేలా చర్యలు
- జయేశ్ రంజర్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం

హైదరాబాద్,ఆగస్ట్7(పద్మక్రాంతి):

సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి



మిగతా 3 లో




## రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

- అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం
- కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు
- పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్7(పద్మక్రాంతి):

రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు– వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది.

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### స్వామినాథన్ సూచనలకు

# విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్దతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్దికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు.

దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ

పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

- వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం
- ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక
- స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం




**న్యూఢిల్లీ,ఆగస్ట్ 7(పద్మక్రాంతి):**

భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని, ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్దంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్దమే. భారత్ కూడా సిద్దమే అని మోడీ స్పష్టం చేశారు.

# మనమూ తగ్గేదేలే అనాల్సిందే



- అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే
- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 7(పద్మక్రాంతి):**

భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి.

మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

# జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

- పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం ధర్మాసనం
- పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 7(పద్మక్రాంతి):**



అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు-ంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

# పేదలకు మెరుగైన వైద్యం

- వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం
- చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి

**నూజివీడు,ఆగస్ట్ 7(పద్మక్రాంతి):**

పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832లక్షలు, నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్ఎ÷-లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెర-వుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవ-సరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ




మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు త-యారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయా-రుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మ-రణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రు-ణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఐఐ÷ ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి



మొదటి పేజీ తరువాయి

చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# జలవియంలోనే ఉత్తరకాశీ

మొదటి పేజీ తరువాయి



విపత్తుతో ఇప్పటివరకూ కనీసం నలుగురు మృతి చెందినట్లు- నిర్ధారించారు. జాడ తెలియకుండా పోయిన వారి పరిస్థితి ఏమిటనేది తెలియడం లేదు. ప్రస్తుత పరిస్థితి గురించి అధికార గణం కూడా సరైన నిర్ధారిత సమాధానం ఇవ్వడం లేదు. దీనితో గల్లంతు అయిన వారి కుటు-ంబాలలో తీవ్ర స్థాయి నైరాశ్యం అలుముకుంది. పలు ప్రాంతాలలో భయానక పరిస్థితి మధ్య చిక్కుపడ్డ దాదాపు 65 మందిని హెలికాప్టర్ ద్వారా సురక్షితమైన మాత్లీ టౌన్‌కు తరలించినట్లు- అధికారులు తెలిపారు. ఇక ఆకస్మిక వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన ఇక్కడి ధారాలి గ్రామంలో హృదయవిదారక పరిస్థితులు ఉన్నాయి. అక్కడ శిథిలాల కింద పలువురు చిక్కుపడి ఉండటం, చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడం వంటి ఘటనలు జరిగాయి. దీనితో ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున అధునాతన రీతిలో ఉండే హెలికాప్టర్ తరలింపుల పరికరాలను పంపించారు. వీటి ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యత్నిస్తున్నారు. అయితే పలు స్థాయిల్లో విరుచుకుపడుతున్న ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇక్కడి దుర్ఘటన గురించి తెలియగానే కేవలం పావుగంటలోనే తమ బలగాలు ధారాలి గ్రామానికి చేరాయని సైనికాధికారులు తెలిపారు. డెహ్రాడూన్‌కు 422 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాత్లీ టౌన్ ముంపు ఇతరత్రా ముప్పునకు అతీతంగా ఉండటంతో బాధితులను అక్కడికి చేర్చే ప్రక్రియ సైన్యం ద్వారా యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేశారు. ఇప్పుడు గల్లంతయిన వ్యక్తుల జాబితాలో పలువురు పౌరులు , తొమ్మండుగురు జవాన్లు , ఓ సైనికాధికారి, ఇతరత్రా సైనిక సిబ్బంది ఉన్నట్లు- వెల్లడైంది.
పలు ప్రాంతాలలో ఏ క్షణంలో మెరుపు వేగపు వరదలు వచ్చిపడుతాయో అనే భయాలు వేటాడుతున్నాయి. గాయపడ్డ వారిని ఎక్కువగా డెహ్రాడూన్‌కు ముందుగా తరలించి వెంటనే అక్కడి నుంచి రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు పంపిస్తున్నారు. పలు ప్రాంతాలలో రహదారుల వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. గంగోత్రిలో దాదాపు 200 మంది వరకూ యాత్రికులు చిక్కుపడ్డారు. వారికి సైన్యం , ఇండో టిబెటియన్ బార్డర్ పోలీసు (ఐటిబిపి) నుంచి అవసరం అయిన ఆహారం, ఆశ్రయం , వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రాంతంలో లెఫ్టినెంట్ జనరల్ నవీన్ సచ్‌దేవ విలేకరుల సమావేశం ఏర్పాటు- చేసి పరిస్థితిని వివరించారు. తమ బలగాలు అహర్నిశలూ శ్రమించి బాధితులను కాపాడేందుకు యత్నిస్తున్నట్లు- తెలిపారు. ఈ ప్రయత్నాలలో తమ వారు పలు విధాలుగా కష్టాలకు గురైనా పౌరుల రక్షణకు ముందుకు సాగుతున్నట్లు- వివరించారు. పెద్ద ఎత్తున సహాయక చర్యలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ఆర్మీ , ఐటిబిపి, స్థానిక పోలీసు బలగాలు పాల్గొంటు-న్నాయి.

# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు- ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ-, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్హోల్డర్లతో పాటు-, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు.

మొదటి పేజీ తరువాయి

## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ- యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

## బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మా-త్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.

## ట్రంప్ సుంకాల దెబ్బ

లక్షలు పలుకుతోంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని పేర్కొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు.
ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

## కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

- హైదరాబాద్‌లో పనిచేయడం అదృష్టమని వ్యాఖ్య

హైదరాబాద్,ఆగస్ట్7(పద్మక్రాంతి): హైదరాబాద్‌లో కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో యుఎస్ కాన్సుల్ జనరల్‌గా పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో గర్వకారణమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా అంతటా యుఎస్-ఇండియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. భారత్, అమెరికా మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపర్చడానికి తాను ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. హైదరాబాద్‌ను గొప్ప ప్రాంతంగా అభివర్ణించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సమాజ సేవలో "పల్సం సోమన్న గౌడ్"

- కరుణ సదన్ వృద్ధాశ్రమంలో "అన్నదానం"
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్త రవి గౌడ్





**మేడిపల్లి,ఆగస్టు 07,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్లలోని "కరుణ సదన్" వృద్ధాశ్రమంలో మొక్కు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్సం సోమన్న గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త రవి గౌడ్ పాల్గొని అన్నదానం ప్రారంభించారు. మానవసేవే మాధవసేవగా భావించి అన్ని దానాలలో కెల్లా "అన్నదానం" గొప్ప అని భావించి అన్నదానం నిర్వహిస్తున్న సోమన్న గౌడ్ ను కొత్త రవి గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.జి యువసేన సభ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నవజాత శిశువులకు తల్లిపాలు ముఖ్యం - డా: శివరాం.



**పద్మక్రాంతి, ఆగస్టు 07, (కల్వకుర్తి ప్రతినిధి) :**

కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా నవజాత శిశువుల తల్లులు, రోగి సహాయకుల సమక్షంలో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శివరాం కార్యక్రమాన్ని నిర్వహించారు.

తల్లిపాలు తాగించడం వలన శిశువుకి మరియు తల్లులకు చాలా రకాలుగా ఉపయోగకరంగా ఉంటుందని పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడంతో పాటు నిమోనియా, విరోచనాలు, చర్మపు ఎలర్జీలు రాకుండా ఉండటానికి తోడ్పడుతుందని,అందుకే మొదటి ఆరు నెలల పాటు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే పట్టించి ఆరు నెలల తర్వాత పిల్లల ఎదుగుదలకు అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించడం మంచిదని సూచించారు. తల్లిపాలు ఇచ్చే తల్లులకు గర్భసంచి మరియు రొమ్ము క్యాన్సర్ వంటివి రాకుండా తోడ్పడుతుందని డాక్టర్ యశోద సూచించారు.

కార్యక్రమంలో డాక్టర్లు పాండురంగ, విష్ణు, షకీల్, సుష్మ ,స్వప్న, ఉదయ్, శిరీష మరియు నర్సింగ్ ఆఫీసర్స్ పారామెడికల్ సిబ్బంది అందరూ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పద్మక్రాంతి, ఆగస్టు 07, (కల్వకుర్తి ప్రతినిధి)**

కల్వకుర్తి పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, అశుభ్రత పాటిస్తే చర్యలు తప్పవని అన్నారు విద్యార్థులకు మెను ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు ఇవ్వాల్సి ఉండగా రెండు సార్లు మాత్రమే ఇస్తున్నారని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు వారములో మూడు రోజులు గుడ్లు పెట్టాలని లేని ఎడల చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి



**పద్మక్రాంతి,ఆగస్టు 7 (యాచారం ):**

మండల పరిధిలోని నంది వనపర్తి అనుబంధ గ్రామమైన పిల్లిపల్లి గ్రామానికి చెందిన ఉండేల జంగమ్మ హఠాత్తుగా మృతి చెందారు.ఆ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, అంత్యక్రియల కోసం రూ.10,000ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. జంగమ్మ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న పేదలందరికీ తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగి రెడ్డి ,కంబాలపల్లి మల్ రెడ్డి , ముచ్చర్ల వెంకటరమణ ,నూకం మహేందర్,పంది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## వెల్దండలో కూరగాయల సంత పునర్ ప్రారంభం

**పద్మక్రాంతి, ఆగస్టు 7 (కల్వకుర్తి ప్రతినిధి:**

వెల్దండ మండల కేంద్రంలో ఏళ్ల తరబడి కొనసాగిన కూరగాయల సంత ప్రతిశనివారం రోజు జరిగే అంగడికి ఆదరణ కరవై నిలిపివేయడం జరిగింది. తిరిగి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని వెల్దండలో సంతను పునర్ ప్రారంభించారు పోస్టఆఫీస్ సమీపంలో గల గ్రామపంచాయతీ స్థలంలో అంగడి సంతను ప్రారంభించడంతో కూరగాయల పండించే రైతులకు కల్వకుర్తిలో మార్కెట్కు వెళ్లి అమ్మకాలు జరుపకుండా స్థానికంగా అంగడికి తీసుకువచ్చి ప్రజలకు కూరగాయలను అమ్ముతున్నారు.ప్రజల సైతం మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేసి మోసపోకుండా అంగడిలో తాజా కూరగాయలను రైతు గిట్టుబాటు ధరలకు అమ్ముతుండడంతో కొనుగోలు చేసి మహిళలు ఆనంద పడుతున్నారు. కూరగాయల సంత తిరిగి ప్రారంభం కావడంతో అటు రైతులు ఇటు మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కూరగాయల సంతలో అవసరమగు విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పునర్ ప్రారంభించినందుకు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## అచ్చంపేట కు రానున్న మాజీ మంత్రి హరీష్ రావు

**పద్మక్రాంతి, ఆగస్టు 07, (కల్వకుర్తి ప్రతినిధి):**



అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే ఈ క్రమంలో గువ్వల బాలరాజు భారతీయ జనతా పార్టీలో చేరుతారని ప్రచారం సాగుతుంది.ఈ క్రమంలో గువ్వల బాలరాజు రాజీనామా చేసిన తర్వాత అచ్చంపేట నియోజకవర్గం లోని తన అనుచరులతో కలిసి గువ్వల సమావేశాన్ని నిర్వహించారు. అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ నేత పోకల మనోహర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశమయ్యారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజకీయ భిక్ష పెట్టిన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. గువ్వల బాలరాజు రాజీనామా చేసిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది ఇటు గువ్వల బాలరాజు వెంబడి పోవాలా లేక బిఆర్ఎస్ పార్టీలో ఉండాల అనే ఆలోచనలో పడ్డారు కార్యకర్తలు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం కావడానికి టిఆర్ఎస్ నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం రోజున అచ్చంపేటకు రానున్నారు. కార్యకర్తలకు ధైర్యాన్ని ఇవ్వడానికి వస్తున్నారని సమాచారం. మొత్తానికి గువ్వల రాజీనామాతో అచ్చంపేటలో రాజకీయాలు రసవంతరంగా మారనున్నాయి.

## అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**పద్మక్రాంతి, ఆగస్టు 07, (కల్వకుర్తి ప్రతినిధి ):**

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతోఈరోజు జిల్లెల్లగ్రామపంచాయతీ దగ్గర కొత్త రేషన్ కార్డులుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు.పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్.సీనియర్ నాయకులు ఎముక రవి. ఎస్సీ సెల్ అధ్యక్షులుగుమ్మకొండ మహేందర్. ఇందిరమ్మ కమిటీసభ్యులు నాప మల్లయ్య.మాజీ కో ఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య. అంగన్వాడి టీచర్ వీ రెడ్డి లక్ష్మమ్మ.వడ్ల మురళి చారి.ఎముక మహేష్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుఎముక శ్రీహరి. తాడెం మల్లయ్య. గుమ్మకొండ రాజు.రామకృష్ణ.పెరుమళ్ళ శ్రీశైలం.కట్ట రమేష్ .నరసింహ.రాములు.మహిళలు యువకులు ఉన్నారు

## వెలిజర్ల గ్రామంలో 50లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**సీసీ పనులు ప్రారంభించిన వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు**



**షాద్ నగర్, 7ఆగస్టు (పద్మక్రాంతి ప్రతినిధి):**

ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలి జర్ల గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల నుంచి వచ్చిన 50 లక్షల రూపాయలతో వెలి జర్ల గ్రామంలో వివిధ వార్డులలో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు వాడ్యాల నర్సింహ్మ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వాడ్యాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ ఈరమోని రాజు,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, అనిమి గణేష్ గౌడ్, యువ నాయకుడు జాంగారి రవి, నేతలు తుప్పారీ శేఖర్, మట్ట వెంకటేష్ గౌడ్, కావాలి (కేవిఎం) నర్సింహులు, జనుముల యాదయ్య, దామర్లపల్లి యాదయ్య, కావాలి బాల నర్సింహ,దిర్షనం వెంకటేష్, కొత్త రాఘవేందర్ గుప్త , ఎస్టీ సెల్ నేతలు హరి చందర్ నాయక్, పత్లా వత్ రవి నాయక్, శంకర్ నాయక్, సూరి బాబు నాయక్,యువ నాయకులు అనిమి అఖిల్ గౌడ్,వట్టేల మహేష్ యాదవ్,అన్వర్, దొడ్డి రాందాస్, దొడల అంజయ్య, యాదయ్య, మంగలి ప్రవీణ్, పత్లవత్ రవి, దొడల వినోద్, నవీన్ ,దిర్షణం సాయి, జాంగారి బాలరాజు, బొట్టు నర్సింహులు, గండేటి వెంకటయ్య గౌడ్, ఈరమోని శివ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**పద్మక్రాంతి ఆగస్టు 07 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

శంషాబాద్ మున్సిపాలిటీ మరియు మండలంలోని 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ తహసిల్దార్ రవీందర్ దత్తు, ఎంపీడీవో మున్నితో కలిసి గురువారం పంపిణీ చేశారు. పేదల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రకాష్ గౌడ్ అన్నారు.మొత్తం రూ 48,05,568/- విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కీ,,శే,,జక్క అనురాధ కుటుంబ పరామర్శించిన సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి,ఆగస్టు 07,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఐఎల్ కాలనీలో నివాసముండే కీర్తిశేషులు జక్కా అనురాధ దశదినకర్మ బొమ్మక్ శంకరయ్య కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ, ఎన్ఐఎన్ కాలనీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ గౌడ్,శ్రీహరి తదితరులు పాల్గొని అనురాధ కుటుంబ సభ్యులను పరామర్శించి,సానుభూతి వ్యక్తం చేశారు.

## మాల్ లో బీజేపీ సంపర్క్ అభియాన్ విజయవంతం



**పద్మక్రాంతి, ఆగస్టు 7 (యాచారం):**

మండల పరిధిలోని మాల్ గ్రామంలో బీజేపీ చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది.ప్యాక్స్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు,ప్రధాని మోదీ సారథ్యంలోని అభివృద్ధిని ప్రజలకు వివరించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్,మారగోని శేఖర్,మేకం ఐలేష్,బన్నె శివ,డెరంగుల శివలింగం,చిన్నోళ్ల శ్రీకాంత్,పెద్దోళ్ల విజయ్,దేరంగుల ఆనంద్,గుండు సాయి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**పద్మక్రాంతి ఆగస్టు 07 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ సర్కిల్-11 పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 78లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు.రాజేంద్రనగర్ డివిజన్,బుద్వేల్ వివిధ వార్డులలో 59.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, మరియు ప్యాచ్ వర్క్కు శంకుస్థాపన చేశారు మరియు బుద్వేల్ చింతల్ బస్తి లోని రూ. 18 లక్షల అంచనా వ్యయం తో నిర్మిచానున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు

**రెబ్బెన, ఆగస్టు 7, (పద్మక్రాంతి):**



ఢిల్లీలో ముఖ్యమంత్రి అధికార నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం కొమురం భీం జిల్లా నాయకులు ఎమ్మెల్సీ దండెవిటల్, డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, జిల్లా నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# నేడు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ప్రారంభం

## ప్రారంభోత్సవానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**పద్మక్రాంతి ఆగస్టు 07 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బీసీ సెల్ ను రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. రాజేంద్రనగర్ లోని పరిపాలన భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సెల్ కార్యాలయాన్ని మంత్రి లాంచనంగా ప్రారంభిస్తా-రు. ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయ పాలక మండలి సమావేశంలో ఎస్సీ,ఎస్టీ సెల్ తరహాలో యుజీసీ మార్గదర్శకాలను అనుసరించి బీసీ సెల్ ను ఏర్పాటు చేయడానికి పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించిందని ఉపకులపతి వివరించారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన, బోధనేతర బీసీ ఉద్యోగులు, విశ్వవిద్యాలయంలో చదువుతోన్న బీసీ విద్యార్థుల సంక్షేమం కోసం ఈ సెల్ పనిచేయనుందని ఆయన చెప్పారు. విద్యా, ఉద్యోగాలలో బీసీల వాటాను సక్రమంగా పాటించేలా చూడటం, వాటా ప్రకారం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం, ప్రవేశాలలో కచ్చితంగా బీసీ రిజర్వేషన్లు అమలయ్యేలా ఈ విభాగం పర్యవేక్షించనుందన్నారు. నూతనంగా ఏర్పాటైన బీసీ సెల్ కు ప్రొఫెసర్ స్థాయి అధికారి సిహెచ్ దామోదర రాజుని ఆఫీసర్ ఇన్ ఇన్చార్జిగా నియమిస్తూ విశ్వవిద్యాలయం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో ఇదివరకే బీసీ సెల్ ఏర్పాటు చేశారని అదే తరహాలో జయశంకర్ విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగిందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు. శుక్రవారం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులతోనూ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అవుతారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో చేపట్టే ప్రవేశాలు, నియామకాలు, పదోన్నతులలో సామాజిక న్యాయం ను పాటించేందుకు ఈ సెల్ దోహదం చేస్తుందన్నారు.

# హైదర్ షాకోట్ లో ఇంటి తాళాలు పగలగొట్టి భారీ చోరీ

- 26 తరాల బంగారు ఆభరణాలు, 4.5 లక్షల నగదు చోరీ

**పద్మక్రాంతి ఆగస్టు 07 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

బోనాల పండుగకు తన స్వగ్రామానికి వెల్లిన ఓ ప్రైవేటు ఉద్యోగి ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి 26 తులాల బంగారు ఆభరణాలు నాలుగున్నర లక్షల నగదును దోచుకెళ్ళారు. ఈ సంఘటన గురువారం నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు హరికృష్ణా రెడ్డి కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. మృగండిపేట మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్ షాకోట్ కపిల నగర్ కాలనీలో ప్రైవేట్ ఉద్యోగి అయిన గోగుల శ్రీధర్ రెడ్డి(54)తన భార్య,కుమారుడితో నివాసం ఉంటున్నారు. ఈనెల 3వ తేదీన బోనాల పండుగకి శ్రీధర్ రెడ్డి తన భార్య కుమారుడితో కలిసి తన స్వగ్రామమైన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముగ్ధంపూర్ గ్రామానికి వెళ్ళాడు.

# ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి.

- వేతనాలు చెల్లించని, ఈఎస్ఐ, పీఫ్ కట్టని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.
- ఏఐటీయూసీ ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 7,(పద్మక్రాంతి ప్రతినిధి):**



కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి(టీవీవీపీ)లో పనిచేస్తున్న శానిటేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, కార్మికుల యొక్క పిఎఫ్ పూర్తి వివరాలు తెలియజేసి,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏఐటీయ-యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం కార్మికులతో కలిసి హాస్పటల్ ముందు విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ వేతనాలు, ఈఎస్ఐ , పీఫ్ డబ్బులు కట్టని కాంట్రాక్టర్ పై అనేక సంవత్సరాల నుంచి పిర్యాదు చేసిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని తెలియజేశారు. కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ,హాస్పటల్ కు వచే రోగులకు సేవలు చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురైనప్పటికీ,కార్మికులకు వేతనాలు చెల్లించడంలో కాంట్రాక్టర్,ఏజెన్సీ వాళ్ళు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. దీంతో కార్మికులు వారి కుటుంబాలు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి, ఇతర సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు కాంట్రాక్టర్,ఏజెన్సీ కి సంబంధించిన అధికారులను కలిసినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. అధికారులు రేపు,మాపు అంటూ కాలయాపన చేస-్తున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. ఇప్పటికైనా వేతనాలు, ఈ ఎస్ ఐ ,పీఫ్ కట్టని కాంట్రాక్టర్,ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా-రు.కేవలం కాంట్రాక్టర్లు,ఏజెన్సీలు ఇచ్చిన కమిషన్లకు అలవాటపడుతూ కొంతమంది అధికారులు కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు.కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే కార్పొరేషన్ ,గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పిఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది రాము,ఇమ్రాన్,సాయి ,తిరుమల,పుష్ప,మీనాక్షి,రాజేష్, నరేష్, భాగ్య, శారదా, నిర్మల, మునేశ్వరి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ "ధర్నా"లో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ ధర్నా



**మేడిపల్లి,ఆగస్టు 07,పద్మక్రాంతి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ లో "ధర్నా" నిర్వహించారు. ఈ ధర్నాలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు,ఇతర నేతలతో కలిసి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమం

- మండల రిసోర్స్ పర్సన్లకు జిల్లా స్థాయిలో శిక్షణ.
- మొబిలైజింగ్ కోఆర్డినేటర్ కటకం మధుకర్.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 7,(పద్మక్రాంతి ప్రతినిధి):**




కోమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, రాష్ట్రంలో అక్షరాస్యతను విస్తృతంగా వ్యాపింపచేసేందుకు ఉద్దేశించిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండల రిసోర్స్ పర్సన్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలీన విద్య కమ్యూనిటీ మొబిలైజింగ్ కోఆర్డినేటర్ కటకం మధుకర్ మాట్లాడుతూ ఎన్ఈపి 2020 ప్రకారం 15 ఏళ్ల పైబడిన అక్షరాస్యత లేని వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ప్రధాన లక్ష్యమని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు తదితరుల భాగస్వామ్యంతో ఇది విజయవంతమవుతుందని పేర్కొన్నారు.ఉల్లాస్ ద్వారా ప్రాథమిక అక్షరాస్యత, జీవన నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్య లక్ష్యాలుగా ఉన్నాయని తెలిపారు. బోధన సామగ్రి ఎన్.సి.ఇ.ఆర్.టీ యాప్, దీక్ష, డిటిహెచ్ టీవీ చానల్-14 ద్వారా అందుబాటులో ఉంటుందని చెప్పారు. అక్షరాస్యత సాధించిన తర్వాత మూల్యాంకన పరీక్ష నిర్వహించబడుతుందని, అర్హత పొందిన వారికి ఎన్ఐఓఎస్ ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తామని తెలియజేశారు.అవసరమైన సామాజిక కేంద్రాలు, పాఠశాలలు, గ్రామ సభలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఈ బోధన కొనసాగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు వాలంటీర్ టీచర్లుగా పనిచేస్తే వారికి ఏఐసిటిఈ, యూజీసీ, ఎన్ సిటిఈ సంస్థల ద్వారా గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి, మండల విద్యాధికారులు, వివిధ మండలాల నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వయోజన విద్య హస్బెండ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో 22 వేల మందిని అక్షరాస్యత లేని వారికి గుర్తించామని వారికి కూడా నిర్ణయించామని పేర్కొన్నారు. వారికి శిక్షణ అందించాలంటే మండల స్థాయి రిసార్ట్స్ పర్సన్స్ మొదటగా గ్రామస్థాయి రిసోర్స్ పర్సన్స్ కి సరైన శిక్షణ అందించినప్పుడే గ్రామస్థాయిలో ప్రోగ్రాం సక్సెస్ అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మామిడాల తిరుపతయ్య , తవుటం శ్యాంసుందర్ , సామల శ్రీ వర్ధన్,టెక్నికల్ పర్సన్ మోహన్ లు మరియు వివిధ మండలాల నుండి హాజరైన మండల రిసోర్స్ పర్సన్ హాజరైనారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం సీపీఐ పోరాటాలు.



**పద్మక్రాంతి, ఆగస్టు 7, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

ఈనెల 5, 6 తేదీలలో జడ్చర్ల పట్టణంలో గౌడ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మహబూబ్ నగర్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 23వ మహాసభలను విజయవంతంగా జరిగాయి. ఈ మహాసభల్లో ప్రజా సమస్యలపై తీర్మానాలు ఆమోదించడం జరిగింది. మొదటి తీర్మానాలలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హెూదా కల్పించాలని, పాలమూరు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టాలని, మాచర్ల, గుంటూరు రైల్వే లైన్ వెంటనే కేంద్రంతో ఒప్పించి నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేశామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల్లో పనిచేస్తున్నటువంటి అన్ని రంగాలలో కార్మికులకు పని గంటలు పెంచే 282 జీవోను వెంటనే ఉపసంహరించాలని కోరారు.

**నూతన కార్యవర్గం నియామకం.**

సిపిఐ పార్టీ జిల్లా నూతన కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా బృంగి బాలకిషన్, మరో 8 మంది కార్యవర్గ సభ్యులతో 19 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పరమేష్ గౌడ్, కొండపల్లి రాము, సురేష్, బాగి కృష్ణయ్య, ఆర్. అల్వాల్ రెడ్డి, గోవర్ధన్, పద్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ం

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సమావేశంలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 7,(పద్మక్రాంతి ప్రతినిధి):**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమం గురించి ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఖుష్బూ గుప్తా,అదనపు కలెక్టర్ దీపక్ తివారి, టీటీడీఓ రమాదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి కూడా పాల్గొన్నారు.

అనంతరం ఆదివాసీ కుల సంఘాల నాయకులతో కరపత్రం రిలీజ్ చేశారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదివాసుల హక్కులు, సంక్షేమం గురించి మాట్లాడుతూ. ఆదివాసీ సమాజం తరతరాలుగా వారి సంస్కృతి, సంప్రదాయాలు, అటవీ హక్కుల కోసం పోరాడుతోందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టబద్ధమైన రక్షణల గురించి ఆమె వివరించారు. పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. ఆదివాసీల హక్కులను కాపాడటానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని, ఈ విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశా-రు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆదివాసీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా ఆదివాసీ యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, ఆదివాసీ సమాజం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుని, వారి సమస్యలను పరిష్కరించేందుకు పునరంకితం కావడానికి ఇది ఒక అవకాశం అని వివరించారు. ఆదివాసీ సంఘాల నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకరికొకరు సహకరించుకుంటూ, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడం వల్లనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె సూచించారు. ఆగస్టు 9న జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆదివాసుల ఐక్యతను చాటి చెప్పాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సమావేశం ద్వారా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రాముఖ్యత, ఆదివాసుల హక్కులు, ప్రభుత్వ సహాయం గురించి ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ఆదివాసీ సంఘాల పెద్దలు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్లో తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి వెంకటేష్.



**పద్మక్రాంతి,ఆగస్టు 7, మిడ్జిల్ :**

మిడ్జిల్ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మండల ప్రత్యేక అధికారి వెంకటేష్, మండల అభివృద్ధి అధికారి గీతాంజలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు భోజనం వడ్డించి వసతులు సౌకర్యాల గురించి విద్యార్థినిలతో అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ భవనాన్ని సంబంధించి జిల్లా కలెక్టర్ తో నివేదిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ యశోద హాస్టల్ సమస్యల గురించి అధికారులకు వివరించారు.

# వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు చిందించిన దేవేందర్ ముదిరాజ్ కుటుంబం

- విద్యార్థులకు కానుకలతో మెప్పించిన వీరమోని కుటుంబం
- జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన వీరమోని దేవేందర్ ముదిరాజ్



**కొత్తూరు,7 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి ):**



విద్యార్థులకు స్టేషనరీ వృద్ధులకు అన్నదానం ఆదర్శంగా నిలుస్తున్న వీరమోని కుటుంబం, వీరమోని దేవేందర్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ గురువారం తన పుట్టినరోజును సామాజిక సేవా కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీరమోని కుటుంబ సభ్యులు వీరమోని రఘు, సాయి నిఖిల్, విమల్, అఖిల్ కలిసి షాద్నగర్‌లోని ఎఫ్‌సిఎన్ ఓల్డ్ ఏజ్ హెూమ్ అనాధాశ్రమంలో అక్కరైన వృద్ధులు, అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

హృదయపూర్వకంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అనాథలు, వృద్ధుల్లో ఆనందాన్ని నింపింది. అదే విధంగా, ఎస్వీఆర్ స్కూల్ లో విద్యార్థుల మధ్య స్టేషనరీ వస్తువులు, చాక్లెట్లు పంపిణీ చేస్తూ మంగలి శ్రీను సమక్షంలో విద్యార్థులకు చిన్న కానుక ఇచ్చారు. విద్యకు ప్రోత్సాహం అందించాలన్న వీరమోనికుటుంబ సభ్యుల వారి లక్ష్యం ఈ కార్యక్రమాల ద్వారా వెల్లడైంది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, సమాజం మనకు ఇచ్చింది తిరిగి ఇచ్చే సందర్భం జన్మదినం. సేవకు అంకితమవడం వల్లే నిజమైన సంతృప్తి లభిస్తుంది అని పేర్కొన్నారు.

శుక్రవారం, ఆగష్టు 08, 2025
RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి (వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మధ్యాహ్నం నుండి దారితప్పి పాలమకులలో తిరుగుతున్న రైతుకు..

- కడుపునిండా భోజనం పెట్టి సంగ్యం గ్రామానికి చేర్పించిన పత్రిక విలేకరులు

**కొత్తూరు, 7 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి):**



పాలమాకుల: ఆరోగ్యం సరిగా లేక ఉదయం ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో వనపర్తి బస్సు ఎక్కడ జరిగింది. బస్సు డ్రైవర్ కు అతను చెప్పిన అడ్రస్ సరిగా తెలియక తిమ్మాపూర్ కు పాల్మకులకు మధ్యలో దించి వెళ్లిపోవడం జరిగింది. అక్కడ దిగిన అమాయక రైతు ఎక్కడ వెళ్లాలో తోచక చిన్న జీయర్ స్వామి వైపు నడిరోడ్డులో వెళ్తున్న గమనించిన పత్రికా విలేకరులు, అతనిని ఆపి వివరాలు సేకరించడంతో అతని సొంత గ్రామం సంగ్యం అని తెలపడం జరిగింది. బస్సు డ్రైవర్ ఇక్కడ దించి వెళ్లడంతో ఎక్కడ వెళ్లాలో తోచని పరిస్థితిలో ఉన్నానని తెలిపాడు. రైతును కడుపునిండా భోజనం పెట్టి సొంత గ్రామమైన సంగ్యం కు చేర్పించడం జరిగింది.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన పామేన భీమ్ భరత్

**పద్మక్రాంతి ఆగస్టు 07 ( చేవెళ్ల, ప్రతినిధి):**



షాబాద్ మండలంలోని నరెడ్లగూడ గ్రామానికి చెందిన బక్క ఆంజనే-యులు మాతృమూర్తి బక్కపోచమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పోచమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. అయనవెంట దామర్లపల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , కొమర బండ సీనియర్ నాయకులు సుభాష్ చంద్ర బోస్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , ఆయా గ్రామ పెద్దలు సాయన్న, కొడికంటి శ్రీ రామ్ రెడ్డి, మిట్ట ఇంద్రారెడ్డి, బక్క బాలరాజు, బక్క వెంకటయ్య, బక్క వెంకటేష్, హైదరాబాద్ భీమయ్య, హైదరాబాద్ రవి ముక్కు అంతయ్య, ముక్కు అశోక్ , గ్రామ మాజీ సర్పంచ్ ముక్కు రవి కుమార్, నారేడ్లగూడ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన తోటి స్నేహితులు.



**పద్మక్రాంతి ఆగస్టు 7, మిడ్జిల్ :**

మిడ్జిల్ మండల కేంద్రంలో 2003–2004 పదవ బ్యాచ్ విద్యార్థులు తవ-ంతోపాటు చదువుకున్న మిడ్జిల్ మండలానికి చెందిన కమ్మరి లలిత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ విషయం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తెలుసుకొని అందరూ కలిసి రూ. 33500 ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారికి స్నేహితురాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వనమహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్





**పద్మక్రాంతి ఆగస్టు 07 (చేవేళ్ల, ప్రతినిధి):**

వనమహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వారాంతపు సమీక్ష సమావేశం జరిగింది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈనెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వనమహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో ఆర్టికల్చర్(మునుగ పపాయ పండ్ల తోటలు) ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవతి,ఎంపిఓ గిరిరాజ్,మండల విద్యాధికారి అక్బర్,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్పీకి మించి అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవు.

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.
- నిల్వల బోర్డులు, పూర్తి రికార్డు తప్పనిసరి.
- అమ్మిన ప్రతి బస్తాకు పూర్తి రికార్డు ఉండాలి.
- కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు...
- రిజిస్టర్లలో లోపాలు,అధికారులపై కలెక్టర్ ఆగ్రహం.
- ఎరువుల విక్రయాల సరైన పత్రాలు అందుబాటులో లేనందున అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.



**పద్మక్రాంతి, ఆగస్టు 7 (కల్వకుర్తి ప్రతినిధి):**

ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే, రిజిస్టర్ లో నమోదు వ్యత్యాసాలు ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం అయన కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎరువుల దుకాణాల వద్ద రాసిపెట్టిన నిల్వలు, షాపు మరియు గోదాములో ఉన్న నిల్వలను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు చేసిన ఎరువుల విక్రయ వివరాలు మరియు నిబంధనల ప్రకారం ఉండకపోవడాన్ని



కలెక్టర్ గమనించారు. రైతుల వివరాలు రిజిస్టర్లలో సక్రమంగా లేకపోవడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. సరైన పత్రాలు ఎందుకు అందుబాటులో ఉంచలేదని అధికారులను ప్రశ్నించారు. పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కల్వకుర్తి వ్యవసాయ సహకార సంఘానికి 405 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఇప్పటివరకు 395 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేసినట్లు రిజిస్టర్లు నమోదు చేశారని, ఒక్కో రైతుకు సరఫరా కన్నా ఎక్కువ యూరియాను అందించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ పంటల ఆధారంగా యూరియాను అందించాలని ఇదివరకే అనేకమార్లు ఆదేశించిన, ఎందుకు పాటించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎరువుల బస్తాలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరలను పర్యవేక్షించాలనీ, తరచూ ఆకస్మిక తనిఖీలు చేయాలనీ వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులకు అవసరానికి మించి ఎరువులు ఇవ్వరాదని, అదివల్ల కృత్రిమ కొరతలు ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల వద్ద నిల్వలు మరియు ధరల వివరాలు బోర్డులపై స్పష్టంగా చూపించాలనీ సూచించారు. డిఏపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వల పరిస్థితిని పరిశీలించారు. అమ్మిన ప్రతి బస్తా పూర్తి వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. కల్వకుర్తి వ్యవసాయ సహకార సంఘం సీఈఓ వెంకట్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం






**పద్మక్రాంతి, ఆగస్టు 07, తలకొండపల్లి**

తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో కామినేని జనరల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం ప్రారంభించారు. ఉచిత కామినేని జనరల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి గ్రామ మంలో ప్రజలు అనారోగ్యంగా ఉన్నవారు,భారీ మొత్తం లో పాల్గొనడం జరిగింది.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ హైదరాబాద్ ఎల్బీ నగర్ ఉన్న కామినేని ఆసుపత్రిలో ఉచిత శిబిరం,నిర్వహిస్తున్నారు బాధితుల కోసం కామినేని ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు, ఉచితంగా చూడబడినని బిపి,షుగర్, డాక్టర్లచే సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవ-సరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు, అలసటగా, బలహీనంగా కనపడుతున్నా, ముఖం పసుపు లేదా తెల్లగా మారినా, ఎదుగుదల ఆలస్యంగా అనిపిస్తున్నా, పొట్ట ఉండాల్సిన దానికంటే పెద్దగా కనిపించినా, ముఖం ఎముకల ఆకృతి అసాధారణంగా మారినా, తరచు జ్వరం లేదా ఇన్ఫెక్షన్లు వస్తున్నా, మూత్రం ముదురు రంగులో ఉంటున్నా వెంటనే గమనించి తలసేమియా సంబంధిత వైద్య పరీక్షలు చేయించాలని ఆయన సూచించారు.పేషెంట్లకు ఈ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స ప్రారంభిస్తే ప్రాణాలు కాపాడగలమని చెప్పారు.ఈ ఆరోగ్య శిబిరాల్లో, వైద్య నిపుణులు ప్రత్యక్ష రోగి సంరక్షణను అందిస్తారు. శిబిరంలో డయాబెటిస్‌ను పరీక్షించడానికి రక్తంలో చక్కెర పర్యవేక్షణ, కార్డియాలజీ, పీడియాట్రిక్, రక్తపోటు, పరీక్ష వైద్య శిబిరాన్ని టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల శ్రీవిద్య, జోష్ణవి, మార్కెటింగ్ టీం సందీప్, నర్సింగ్ సన్య, నాయకులు శ్రీను, బిక్షపతి,శ్రీను, నరసింహ, బాలరాజ్, అంజయ్య, చెన్నయ్య, బాలమ్మ, ముత్యాలమ్మ, రాములమ్మ గ్రామస్తులు పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పిలుపు

**పద్మక్రాంతి ఆసస్టు 07 (చేవెళ్ల, ప్రతినిధి):**

భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహ-ాసభలు ఆగస్టు 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ లో జరుగుతాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి మహాసభ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహా-సభల విజయవంతానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభల లో ప్రజా సమస్యలు రాజకీయ సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక విధానాలపై సమగ్రంగా చర్చ చేసి విధివిధానాలను రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ తో మావోయిస్టులను మొత్తం తుద ముట్టించడానికి కుట్ర చేస్తుందని, 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేని భారతదేశాన్ని చూస్తారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం బాధాకరమన్నారు. కమ్యూనిజాన్ని తుడిచిపెట్టడం ఎవరి తరం కాదని, అది ఒక సైదాంతిక సిద్ధాంతమని



కమ్యూనిజం ప్రజల కష్టాల్లో నుండి పుట్టిందని దాన్ని తుదముట్టించడం బిజెపి, ఆర్ఎస్ఎస్ వాళ్లకు సాధ్యం కాదని అన్నారు. ఈ మహాసభకు రంగారెడ్డి జిల్లా నుండి పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎన్ ఎఫ్ ఐ డబ్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు పదవులకు త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ.

## మహేశ్వరం కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణకు శంకుస్థాపన.





**మహేశ్వరం, ఆగస్టు 7(పద్మక్రాంతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు ఏ పదవీ తీసుకోనని పదవులకు త్యాగం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అతి పెద్ద త్యాగధనుడని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రోళ్ళ చంద్రయ్య ముదిరాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మునగపాటి నవీన్ నేత కొనియాడారు. మహేశ్వర పట్టణం పద్మశాలి సంఘం అధ్యక్షులు భీమనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ జాతిపిత ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరోల్ల చంద్రయ్య పాల్గొన్నారు. అదేవిధంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ దాతలైన పులిపాటి లక్ష్మణ్ నేత, మునగపాటి నవీన్ నేత, పెద్దమ్మ పెంటయ్య నేత లు కలిసి చేనేత, బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో కీలకపాత్ర తన జీవితాంతం పోషించిన విరుడని అన్నారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారన్నారు. తెలంగాణలోని అణగారిన వర్గాల ప్రజల శ్రేయస్సు, చేనేత కుటుంబాలకు హక్కుల కోసం ఉద్యమించి పద్మశాలీలను చైతన్యవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల శ్రీనివాస్, కోశాధికారి మునగపాటి ప్రవీణ్, సంఘం పెద్దలు రుద్ర పోశెట్టి, భీమనపల్లి అంజయ్య, మునగపాటి చంద్రయ్య, పెద్దమ్మ శ్రీశైలం, కర్నాటి శేఖర్, పెద్దమ్మ సుధాకర్, పులిపాటి శ్రీనివాస్, ఏలే రాజు, ఏలే శ్రీనివాస్, ఏలే రమేష్, కౌకుంట్ల శేఖర్, డాక్టర్ నిరంజన్, రుద్ర శ్రవణ్, పెద్దమ్మ భాస్కర్, భీమనపల్లి రాజేష్, శివ, గణేష్, విజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్, విక్రం, సాయి, సాయినాథ్, రాహుల్, నాగారం గ్రామ పద్మశాలి అధ్యక్షులు సంజీవ, సంతోష్, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు, పద్మక్రాంతి దిన పత్రిక సంపాదకులు గంజి. వెంకటేశ్ పాల్గొన్నారు.

శుక్రవారం, ఆగష్టు 08, 2025

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## వర్షాలకు రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి.

**పద్మక్రాంతి, ఆగస్టు 7, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**



మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీడి.జానకి, ఐ.పి.ఎస్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వర్షపాతం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎవరైనా వాగులు, వంకలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలన్నారు.
పైనుంచి వచ్చే వరద నీటి ప్రవాహం వల్ల వాగులు పొంగే ప్రమాదం ఉన్నందున స్థానిక పోలీస్ స్టేషన్లు ప్రజలకు ముందుగానే సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత ఇండ్లలో నివసించే వారు పునరావాస కేంద్రాలకు తరలించాల్సిన అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హైవేలు మీద వర్షాల వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున నేషనల్ హైవే అథారిటీతో సమన్వయంతో పని చేసి, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్నట్లయితే డయల్ 100, సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాలని కోరారు.

## గాంధీ భవన్ లో చేనేత కళాకారులకు సన్మానం.



**హైదరాబాద్ ఆగస్టు 7, (పద్మక్రాంతి ప్రతినిధి):**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గాంధీభవన్ లో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవి కుమార్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు చేనేత కార్మికులకు చేనేత టవల్స్ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చేనేత ప్రాచీన వృత్తి గుర్తించి, చేనేత దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట చేనేత కళాకారులకు నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం, మెమెంటో అందించడం గర్వంగా ఉందని అన్నారు. ఈకార్యకరంలో రాష్ట్ర చేనేత జనరల్ సెక్రెటరీ అంకం శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ మహిళా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి, చేనేత విభాగం జనరల్ సెక్రెటరీ కరుణశ్రీ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం జనరల్ సెక్రెటరీ బోల్ల వెంకటేశ్వర్లు, వేముల విష్ణు నేత, సురపల్లి మార్కండేయ, సింగం శేఖర్ నేత పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి.




**పద్మక్రాంతి, ఆగస్టు 7 (చేవేళ్ల ప్రతినిధి):**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టియుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ప్రమోషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతం కొరకు 5571పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ఇదే కౌన్సిలింగ్లో భర్తీ చేయాలని అన్నారు. మ్యూచువల్ బదిలీ పొందిన ఉపాధ్యాయు ల సీనియార్టీని పరిగణలోకి తీసుకొని సీనియార్టీ జాబితాలలో చేర్చాలని కోరారు. పదోన్నతుల ప్రక్రియ ముగిసేంతవరకు ఉపాధ్యాయుల సం-ర్దుబాటును తాత్కాలికంగా నిలిపివేయాలని అన్నారు.
ఐఏఎస్ లను,ఇతర శాఖల అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారులుగా నియమించడం సరికాదని, సర్వీస్ రూల్స్ సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు తీర్పుకు లోబడి సీనియర్ ప్రధానోపాధ్యాయులకు డిప్యూటీ ఈవోలుగా పదోన్నతి కల్పించి, ఎఫ్ఎసి డీఈవోలుగా నియమించాలని డిమాండ్ చేశారు. కోర్టు తీరు-ప్పనుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు.ఉద్యోగ, ఉపాధ్యాయ ఆరోగ్య కార్డు పథకంను ప్రారంభిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి ఇప్పటివరకు అమలు చేయడం లేదని వెంటనే ఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లు లను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి కమిటీ నుండి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, బకాయి పడ్డ 5 డీఏలు వెంటనే విడుదల చేయాలని కోరారు.
కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.
స్థానికత ప్రాతిపదికగా జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ సవరించాలని, కేజిబివి,యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, ఎయిడెడ్, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ డి,మునీర్ పాషా మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వ్యక్తిగతంగా పంపించడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా పారదర్శకంగా వర్క్ అడ్జస్ట్మెంట్ జరిగితే జాబితాను బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు. కొందరు రాజకీయ నాయకులు అండదండలతో పైరవీలు చేస్తూ విద్యాశాఖను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట విద్యార్థులకు లాభం కూర్చేదిగా పోయి నష్టపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశా-ారు. ఆవిర్భావ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె. నారాయణ జిల్లా కన్వీనర్ ఏ. సుదర్శన్ శంకర్పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజయ్య, శ్రీనివాస్ చారి, చేవెళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దయానందం, శివానందం, షాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగులయ్య, రాము, శర్మ కొందుర్గు మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల బాధ్యులు మనీలా, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, శంకరయ్య మండలాల కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరాజు, వెంకటేశ్వ-రరావు, జగదీశ్వర్. భారతి, వీరమని,బాబు నాయక్ పాల్గొన్నారు.

## భారత సంస్కృతి చేనేత దుస్తులను అందించాలని సీఎం కు నివేదిక పంపుతా

### - శంకర్ పల్లి మండల విద్యాధికారి అక్బర్

**పద్మక్రాంతి ఆగస్టు 07 (చేవేళ్ల, ప్రతినిధి):**



ఆరోగ్యకరమైన భారత సంస్కృతికి చెందిన చేనేత దు-స్తులను వచ్చే సంవత్సరం నుంచి అయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందించే విధంగా ప్రతిపాదనలు పంపాలని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ విజ్ఞప్తి మేరకు తప్పకుండా సీఎం మరియు విద్యాశాఖ మంత్రి కి రిపోర్ట్ పంపిస్తానని హామీ ఇస్తున్నానని శంకర్పల్లి మండల విద్యాశాఖ అధికారి ఎండి అక్బర్ పేర్కొన్నారు. గురువారం నాడు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అప్పర్ ప్రైమర్ స్కూల్ హెచ్ఎం ఉదయశ్రీ గారి అధ్యక్షతన ఆగస్టు 7 నేషనల్ హ్యాండ్లూమ్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రతి కార్యక్రమాన్ని ఈ పాఠశాలలో జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా చేనేత వస్త్రాలను ధరించాలని పిలుపునిచ్చారు. కలలకు పుట్టినిల్లు భారతదేశం అని అలాంటి భారత దేశంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. టీచర్లు చేనేత వస్త్రాలను ధరించాలని అలాగే ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలన్నారు. శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ చేనేత జాతీయ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు 11 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు దేశమంతటా జరగడం అర్హనీయమన్నారు. మంగళగిరి,వెంకటగిరి, పోచంపల్లి తెలంగాణలో సిరిసిల్ల ప్రాంతాలలో చేనేత కార్మికులు ఇంకా ఈ కలను బతికిస్తున్నారని తెలిపారు. అగ్గిపెట్టెలో చీరను కుదించేటట్లు రికార్డు సాధించిన చేనేత కార్మికులను నేటి ప్రభుత్వాలు ఆదరించడం లేదన్నారు. ఇకనుండి అయినా ప్రతి ఒక్కరూ చేనేత కార్మికులకు అండగా ఉండి బలపరచాలని లేకుంటే భవిష్యత్తులో ఈ కళ అంతరించిపోతుందన్నారు. శంకర్పల్లి పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమం బహుశా నియోజకవర్గం లో జరిగిందో లేదో అని దీనికి ఇంతగా శ్రమించి కష్టపడ్డా హెచ్ఎం ఉదయశ్రీ గారిని పాఠశాల తోటి టీచర్ల అందరిని అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల హెచ్ఎం ఉదయశ్రీ మాట్లాడుతూ చేనేత దుస్తులను తాను ఊహ వచ్చిన నుండి ధరిస్తున్నానని ఈ అలవాటు నాకు ఎలా వచ్చిందో నాకే అర్థం కావడం లేదన్నారు. విదేశీ దుస్తుల వల్ల చర్మ సంబంధమైన వ్యాధులే కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలతో పాటు సంతానలేమి కూడా జరుగుతుందని ఆమె తెలిపారు. చేనేత దుస్తులను ఇకనుండి అయినా ప్రతి ఒక్కరూ ధరించాలన్న ఉద్దేశంతో చాలా వ్యయ ప్రయాసలకు గురైనప్పటికీ విద్యార్థులలో ఆసక్తిని పెంచాలన్న అభిరుచి తో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, యాదయ్య,టిఎస్ మోడల్ స్కూల్ హెచ్ఎం సునీత ఉపాధ్యాయులు తాహెర్ సార్, శ్రీనివాస్, రవీందర్ యాదవ్ కరాటే బ్లాక్ బెల్ట్ తదితరులు పాల్గొన్నారు అంతకుముందు విద్యార్థులు చేనేత దుస్తులను ధరించి నృత్యాలు చేయడం ఆ చేనేత దుస్తుల విలువలను చెప్పడం పాటలు పాడడం చూపరులను ఎంతో ఆనందపరిచింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తుంది

- బిజెపి నేత తల్లోజు ఆచారి

**మాడుగుల,ఆగస్టు 7 (పద్మక్రాంతి)**



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని బిజెపి నేత, మాజీ జాతీయ ఓబిసి కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ప్రభుత్వం విఫలమైందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నల్లకాసుల పెద్ద యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ, దీక్ష కార్యక్రమంలో బిజెపి నేత తల్లోజు ఆచారి హాజరై, మాడుగుల పెట్రోల్ బంకు నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ వినయ్ సాగర్ కు మాడుగుల మండల బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం.

- వైద్యాధికారి డాక్టర్. మెరుగు యశస్విని.




**వరంగల్ జిల్లా,ఆగస్టు 7, (పద్మక్రాంతి ప్రతినిధి):**

తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యమని ఏ.జీ.ఎం. హాస్పిటల్ (పి.పి యూనిట్) వైద్యాధికారి డాక్టర్. మెరుగు యశస్విని తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం పీ.పీ యూనిట్ ఎంజీఎం హాస్పిటల్ లో అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు, ఏ.ఎన్.ఎంలకు, ఆశాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శిశువు పుట్టిన గంటలోపు తల్లి నుంచి వచ్చే పసుపు రంగులోని ముర్రిపాలు (కొలొస్ట్రమ్) తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ఈ ముర్రిపాలు మొదటి టీకాగా పనిచేసి, శిశువులో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని ఆమె తెలిపారు. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుందని చెప్పారు. తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని వివరించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ నర్మద, ఏఎన్ఎంలు ప్రేమలత, సులోచన, కోమల లక్ష్మీబాయి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గట్టగల్ల హంసయ్య ఆశయాలను సాధిస్తాం.

- గట్టగల్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్.




**మహేశ్వరం, ఆగస్టు 7,(పద్మక్రాంతి ప్రతినిధి):**

గట్టగల్ల హంసయ్య 61వ జయంతి సందర్భంగా తుమ్మలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.10 వేలు విలువగల షూస్ గట్టగల్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. గట్టగల్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులు అందరూ సమానంగా ఉండాలన్న ఆలోచనతో షూస్ లేని విద్యార్థులకు అందజేయడం గర్వంగా ఉందన్నారు. గట్టగల్ల చారిటబుల్ ట్రస్ట్ ను గట్టగల్ల ప్రశాంత్ తండ్రి గట్టగల్ల హంసయ్య ఆశయాల సాధన కోసమే జయంతి సందర్భంగా ట్రస్టు ప్రారంభించామని తెలిపారు.మా తండ్రి గట్టగల్ల హంసయ్య విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేవారని, ఉన్నత విద్యలు అభ్యసిస్తే జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని భావించేవారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారల చంద్రమౌళి,తుంట జంగన్న, ముత్యాల రాకేష్ గట్టగల్ల శ్రీకాంత్, గట్టగల్ల కార్తీక్, ఉపాధ్యాయులు మంగ, ఎం. రమేష్, ఏ షేమల, బి. బాలస్వామి, పి. జంగయ్య, బి. జ్యోతి, పి. చెన్నయ్య, తుమ్మలూరు యువత ముక్కర అఖిల్, గట్టగల్ల శివ, శేషు, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంతో బయటపడ్డ కిడ్నాప్

- మహిళను బంధించి తీసుకెల్తుండగా రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్,ఆగస్ట్7(పద్మక్రాంతి):**

రోడ్డు ప్రమాదం ఓ మహిళ కిడ్నాప్ కేసును బట్టబయలు చేసింది. ఆమెను అపహరించి కారులో తీసుకెళ్తుండగా మరో కారును ఢీకొట్టారు. కేసు వివరాలను శంషాబాద్ రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొండకల్ల పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే ఊరికి చెందిన కమ్మెట విజయ్ గౌడ్ కు రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇచ్చే సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో విజయ్గౌడ్ ఆమెపై పగ పెంచుకున్నాడు. పద్మజ భర్త బుచ్చయ్య మానసికంగా అస్వస్థతకు గురయ్యాడు. అతను ఒక వారం నుంచి శంషాబాద్ మండలం మల్కారం గ్రామ పరిధిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 5 వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు ఆమె తన భర్తకు బట్టలు ఇవ్వడానికి అక్కడికి వెళ్ళింది. మధ్యాహ్నం 2 గంటలకు ఆమె ఆసుపత్రి నుండి బయటకు వచ్చి తన భర్తకు పండ్లు తీసుకు రావడానికి వెళ్ళగా ఆ సమయంలో కమ్మెట విజయ్ గౌడ్ వెంటనే వెంకటేష్,సాయితో కలిసి ఎర్టిగా కారులో ఆ ఆసుపత్రి గేటు-వద్దకు వచ్చి ఆమెను బలవంతంగా కారులోకి లాక్కెళ్లారు. విజయ్ గౌడ్ కారు నడుపుతున్నాడు. దారిలో ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా వారంతా ఆమెపై దాడి చేశారు. చంపేస్తామని బెదిరించారు. కారులో ఉన్న వ్యక్తులు ఆమెను చేతులతో కొట్టి, తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించారు. ఆమె కారు నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద ముందు వైపు వస్తున్న మరో వాహనాన్ని ఢీ కొట్టింది.

## హైకోర్టులో కుప్పకూలిన మరో లాయర్

- గుండెపోటుతో హఠాన్మరణం చెందినట్లు గుర్తింపు

**హైదరాబాద్,ఆగస్ట్7(పద్మక్రాంతి):**




హైకోర్టులో మరో లాయర్ ఒక్కసారిగా కుప్పకూలారు. కార్డియాక్ అరెస్ట్తో హైకోర్టు న్యాయవాది మృతి చెందారు. మృతుడిని ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పరస అనంత నాగేశ్వరరావు (45)గా గుర్తించారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం.. విధుల్లో భాగంగా నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్లోని హైకోర్టుకు వెళ్లారు. కోర్టు ఆవరణలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చింది. గుండెపోటు- రావడంతో కోర్టు ప్రాంగణంలోని కుప్పకూలారు. తోటి లాయ-ర్లు, సిబ్బంది హుటాహుటిన స్పందించారు. ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు- వైద్యులు నిర్ధారించారు. బాధితుడు ఒక్కసారిగా కుప్పకూలడం అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజీలో రికార్డు అయ్యింది. మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. కాగా.. నాగేశ్వరరావుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.
ఇదిలా ఉండగా.. గతంలో హైకోర్టులో వాదనలు వినిపిస్తూనే న్యాయవాది పసునూరు వేణుగోపాలరావు(66) గుండెపోటుతో కోర్టు హాలులోనే కుప్పకూలిపోయారు. భోజన విరామానికి ముందు 21వ కోర్టు హాలులో ఈ ఘటన జరిగింది. అక్కడే ఉన్న న్యాయవాదులు వెంటనే ఆయన్ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు-డాక్టర్లు చెప్పారు. వేణుగోపాలరావు మృతితో 21వ కోర్టు హాలుతోపాటు- ఇతర కోర్టుల్లోనూ న్యాయమూర్తులు అత్యవసర పిటిషన్లు మినహా ఇతర విచారణలను నిలిపివేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన వేణుగోపాలరావు వనస్థలిపురంలోని హిల్కాలనీలో నివాసం ఉండేవారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక



## సినీ కార్మికుల సమ్మె..
# చిన్ననిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్మాణం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెపా-ౄరు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు. నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుతుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హీరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు. ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.

# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్



అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గొనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.




# అర్జున్ చక్రవర్తి నుంచి మేఘం వర్షించదా పాట

టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస-్ౖతన్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టు-కున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టు-కునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు- హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ- డిజైన్ స్కేల్ టిల్ట్ స్టూడియోస్, వివిఎఫ్‌ఎక్స్ మ్యాడ్‌హౌస్ వివిఎఫ్‌ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్‌ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

# మణిరత్నం మరో లవ్‌స్టోరీ



ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు.

**యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ**

తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీ- రుక్మిణి వసంత్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలిసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ప÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మ-ణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయ-ంబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# శ్రీలీలతో నిర్మాతలకు భరోసా



శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగ్‌నైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాస్ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చే-స్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారితో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారిగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవర్సింది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాత-రల-ోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఏ÷-లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.

# విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత

సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది.





ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు- పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు- సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ-వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.